క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం


కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న వెంకటేశ్

శంకర్‌పల్లి: అయ్యప్ప దేవాలయం నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, శంకర్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ సాత ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మోకిల గ్రామానికి చెందిన బండమీద వెంకటేశ్ రూ. 2లక్షల, 11వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. గ్రామాల్లో అయ్యప్ప ప్రచారం రథం తిరగడం జరుగుతుందని ప్రతి ఒక్కరు విరాళాలను, కానుకలను అందించాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ యువజన విభాగం అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు జంగయ్య, శేఖర్, రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

ట్రూ టీచర్ కోయిలేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆశీర్వాదం


నోటు పుస్తకాలు అందజేస్తున్న ఆశీర్వాదం

శంకర్‌పల్లి: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.ఆశీర్వాదం పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆవిర్భావించి నాలుగేళ్లు అవుతున్న సందర్భంగా విద్యార్థులకు నిత్యావసర సరుకులు, నోటు పుస్తకాలు, చాక్లెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కోసం వాల్మీకి ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల బలోపేతానికి కూడా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరు తమ సంపాదనలో పేద విద్యార్థుల కోసం కొంత ఖర్చు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పల్లవి విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఊరడమ్మ బోనాల ఉత్సవాలు


బోనాల ఊరేగింపు ముందు డప్పు కళాకారుల విన్యాసాలు

చేవెళ్ల: మండలంలోని ఇబ్రహీంపల్లిలో ఘనంగా ఊరడమ్మ బోనాల నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఊరడమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ పూజలు, బోనాల జాతరను గ్రామస్తులు రెండు రోజులుగా వేడుకగా జరుపుకొంటున్నారు. మంగళవారం ఊరడమ్మ దేవతకు బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్తుంటే బోనాల ముందు పోతురాజుల విన్యాసాలు, డప్పుల చప్పుళ్లు ఆకట్టుకున్నాయి. గ్రామ సర్పంచ్ ఎన్ను మంజుల, గ్రామ పెద్దలు, పార్టీల నాయకులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి


దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మధుసూదన్‌రెడ్డి

షాబాద్: ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పోలారం తండాకు చెందిన వర్త్య లక్ష్మణ్‌నాయక్ నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయం 19వ వార్షికోత్సవం సందర్భంగా సహస్రనామార్చన, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు భక్తిభావం కల్గి ఉండాలలని సూచించారు. మారుమూల గ్రామంలో దేవాలయం నిర్మించి పూజలు చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కిషోర్, ఎంపీటీసీ చెన్నయ్య, అశోక్, మల్లేశ్, సీనియర్ నాయకులు రవీందర్, శ్రీనివాస్, శేఖర్, కావలి ప్రశాంతి, జలీల్, సత్యం, నర్సింహా తదితరులున్నారు.

త్వరలో అర్హులకు గొర్రెల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కేశంపేట: అర్హులకు త్వరలోనే రెండవ విడత గొర్రెల పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గొల్లకురుమలతో గొర్రెల పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. అనంతరం మన ఊరు- మన బడి పథకం, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో మంజూరైన రెండు కోట్ల రూపాయలతో పాఠశాల భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 118 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ రవీందర్‌యాదవ్, స్త్రీశిశుసంక్షేమశాఖ స్టాండింగ్ జిల్లా చైర్‌పర్సన్ విశాల , జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అంజిలప్ప, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు వెంకట్‌రెడ్డి, నవీన్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీలత శ్రీనివాస్, శ్రీశైలం, జగన్‌నాయక్, ఆంజనేయులు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, మల్లేష్ యాదవ్, మంజుల రాజశేఖర్, లక్ష్మీనారాయణగౌడ్, తహసీల్దార్ అజీంఅలీ, ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, డాక్టర్ నివేదిత, రాజీవ్‌ఫైలేట్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఎమ్మెల్యే బస్తీబాట

షాద్‌నగర్: మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో మంగళవారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ వార్డు, 23 నుంచి 25 వార్డుల్లో బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా వార్డుల్లోని కాలనీల్లో తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణాభివృద్ధే లక్ష్యంగా బస్తీబాటను నిర్వహిస్తున్నామని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపడుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ రాజావరప్రసాద్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, కమీషనర్ వెంకన్న, మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణకు చర్యలు

మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ జ్ఞానేశ్వర్

శంకర్‌పల్లి: ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో 'మేరా లైఫ్..మేరా స్వచ్ఛ షెహర్' కార్యక్రమంలో భాగంగా ఆశవర్కర్లు, మెప్మా ఆర్‌పీలు, స్క్రాప్ దుకాణాల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచించారు. ప్రతి వార్డుల్లో ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం వల్ల కంపోస్టు ఎరువులను తయారు చేసుకోవచ్చని తెలిపారు. వార్డుల్లో రీసైక్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ప్రతి వస్తువును ప్లాస్టిక్ కవర్లల్లో తీసుకుపోవడం మంచి పద్ధతి కాదన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల వాతావరణంలో మార్పులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిలో కలిసిపోయే ప్లాస్టిక్ వస్తువులనే వాడాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికే అధిక ప్రాధాన్యత


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్: గ్రామాల అభివృద్ధికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిలుకూరు వైజంక్షన్ నుంచి దేవల్‌వెంకటాపూర్(బాలాజీ టెంపుల్) వరకు కోటి రూపాయాలతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, మొయినాబాద్‌లో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. నియోజవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి పనులకు అధిక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రం, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, వైస్ ఎంపీపీ మమత, చిలుకూరు సర్పంచ్ స్వరూప ఆంద్రూ, సర్పంచ్ కరిమాబీ షేక్ మహబూబ్, ఎంపీటీసీ పద్మమ్మ, ఎంపీటీసీలు శ్రీనివాస్, మల్లేష్, అర్జున్, అంజయ్య పాల్గొన్నారు.

యువతను ప్రోత్సహించేందుకే సీఎం కప్


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ నక్షత్రం

ఎంపీపీ నక్షత్రం

మొయినాబాద్: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎంపీపీ నక్షత్రం అన్నారు. సీఎం కప్ క్రీడాపోటీల్లో భాగంగా మంగళవారం మండలంలోని పెద్దమంగళారంలో కబడ్డీ, ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కావున, ఈ పోటీలను గ్రామీణ ప్రాంత యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మమత, సర్పంచ్‌లు నరోత్తంరెడ్డి, కుమార్, ఎంపీడీఓ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య


విద్యార్థిని వైష్ణవికి నగదు అందజేస్తున్న విజయ్‌కుమార్, తదితరులు

బీజేపీ నాయకుడు విజయ్‌కుమార్

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని బీజేపీ నియోజకవర్గం నాయకుడు వి. తులసీరామ్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని కందవాడలో మంగళవారం ఉప సర్పంచ్ కావ్య ఆధ్వర్యంలో పదవ తరగతిలో 10జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచిన కందవాడ పాఠశాల విద్యార్థిని వైష్ణవిని అభినందించి, నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్‌కు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని వైష్ణవి ప్రతిభ నిరూపిస్తోందని చెప్పారు. ఇలా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధిస్తే ప్రభుత్వ పాఠశాలల కీర్తి కూడా పెరుగుతోందన్నారు. అనంతరం వైష్ణవికి 11వేల రూపాయల నగదును అందించి ప్రత్యేకంగా అభినందించారు. వైష్ణవిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని చెప్పారు. అలాగే, కందవాడ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఎఎన్‌ఎంలు, పంచాయతీలో పనిచేసే సిబ్బందిని సన్మానం చేశారు. గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. పని చేసే వారిని గౌరవించాలని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, బీజేపీ నాయకులు శ్రీనివాస్, అనంత్‌రెడ్డి, లింగం, సత్యనారాయణ, కుమార్‌గౌడ్, రమేశ్, కిష్టగౌడ్ రవీందర్, శ్రీపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివరాంరెడ్డి, శంకర్‌సింగ్, నరేశ్, రంగారెడ్డి, నరేశ్, శ్రీకాంత్, మహేశ్, రవి, శ్యామ్‌సుందర్‌సింగ్, శివకుమార్,ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మొయినాబాద్: మండలంలోని అజీజ్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని విద్యుత్ మండల ఏఈ హమునాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్‌లో ఉన్న 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, విద్యుత్ తీగల వెంట ఉన్న చెట్ల పొదల తొలగింపు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. దీని కారణంగా గండిపేట్ రోడ్డు, వీఆర్కే హాస్పిటల్, హైదరాబాద్ పోలో రైడింగ్‌క్లబ్, మృగవని రిసార్టు, అజీజ్ నగర్ చౌరస్తా, హిమాత్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు

కలాం రూరల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుల్తానాబేగం


చిలుకూరులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మొయినాబాద్: గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యసేవలు అందాల్సిన అవసరం ఎంతైన ఉందని ఏపీజే అబ్దుల్ కలాం రూరల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుల్తానా బేగం అన్నారు. మండలంలోని చిలుకూరులో మంగళవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆమె ప్రారంభించారు. సందర్భంగా సుల్తానాబేగం మాట్లాడుతూ.. గ్రామీణ పేదలకు వైద్య సేవలు అందించడం కోసమే ఏపీజే అబ్దుల్ కలాం రూరల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ పని చేస్తుందన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి కార్పొరేట్ ఆస్పత్రుల్లో తక్కువ ఖర్చుతో చేయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమార స్వామి


నియామక పత్రం అందుకుంటున్న కుమారస్వామి గౌడ్

నందిగామ: ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నందిగామ ఎంపీటీసీ దేవల్లి కుమారస్వామిగౌడ్ నియమితులైయ్యారు. ఈ మేరకు ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మంగళవారం కుమారస్వామి గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కార్మిక సంఘం బాధ్యతలు అప్పగించిన భాస్కర్‌రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, కార్మికుల సంక్షేమం కోసం పాటు పడుతానని తెలిపారు.

ఎమ్మెల్యే యాదయ్యకు శుభాకాంక్షలు


ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రవీణ్‌రెడ్డి, తదితరులు

మొయినాబాద్ : ఎమ్మెల్యే కాలె యాదయ్య జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు చింతకింది ప్రవీణ్ రెడ్డి, కర్యకర్తలు, నాయకులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా గోదారంగనాయక స్వామి కల్యాణం


పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: మండలంలోని మొగిలిగిద్దలో ఉన్న గోదారంగనాయక స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి కల్యాణం ఘనంగా చేశారు. దేవాలయంలో తెల్లవారు జాము నుంచే వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణం తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్‌గుప్తా, ఈఓ రామశర్మ, పీహెచ్‌పీ రాష్ట్ర కోశాధికారి రమేష్, ఎంపీటీసీ శ్రీశైలం, రాధాకృష్ణ, వెంకటయ్య, ఆలయ ధర్మకర్తలు పురుషోత్తమచార్యులు, కేశవాచార్యులు, రాజగోపాలచార్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠ

మండలంలోని రాసుమళ్ళగూడెంలో హనుమాన్ దేవాలయంలో నవగ్రహాల ప్రతిష్ఠాపన, దేవాలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ మాధవి, రంగయ్య, శివకుమార్, శ్రీకాంత్, రాజశేఖర్, శ్రీనివాస్, వెంకటేశ్, మహేందర్, రాజు పాల్గొన్నారు.

సంకేపల్లిగూడను ఆదర్శంగా తీర్చిదిద్దుతా


యూజీడీ పనులను ప్రారంభిస్తున్న అవినాశ్‌రెడ్డి

జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

షాబాద్: సంకేపల్లిగూడ గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సంకెపల్లిగూడ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన శేరిగూడలో రూ.5 లక్షల నిధులతో చేపట్టిన యూజీడీ పనులకు సర్పంచ్ దర్శన్, ఎంపీటీసీ చెన్నయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ఇప్పటికే రూ.60 లక్షల నిధులు ఇచ్చామన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని స్వచ్ఛ, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పాటుపడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామని చెప్పారు. రైతుబంధు, రైతుబీమా పథకాలతో అన్నదాతలకు వ్యవసాయంపై మరింత నమ్మకం పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు నర్సింహులు, వెంకటయ్య, నర్సింహులు, జగదీశ్, పంచాయతీ కార్యదర్శి అరుణ తదితరులున్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చర్యలు

తహసీల్దార్ అశోక్ కుమార్


రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న గ్రామస్తులు

మొయినాబాద్ రూరల్: మండలంలోని హిమాయత్ నగర్ రెవెన్యూలోని సర్వే నంబర్ 151లో హిమాయత్‌నగర్ గ్రామస్తులకు గతంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అదే సర్వే నంబర్‌లో నుంచి ప్రైవేట్ వ్యక్తులు రోడ్డు కోసం సర్వే చేస్తుంటే పట్టాలున్నా లబ్ధిదారులు అడ్డుకోవడంతో మంగళవారం మండల రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. మండల ఆర్ఐ పాండు సర్వేయర్‌తో కలిసి ప్రైవేట్ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్వే నిర్వహించగా అతను ప్రభుత్వ భూమిలో అర ఎకరం వరకు కబ్జా చేసినట్లు తేలిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. వెంటనే దానిని కూల్చివేసి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని ఆర్ఐ చెప్పారు. 151 సర్వే నంబర్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తి వద్దనే అర ఎకరం కబ్జా చేసినట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హిమాయత్‌నగర్‌లో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల భూమిని వెంటనే ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం కృషి చేయాలని సర్పంచ్ మంజుల, ఉపసర్పంచ్ శ్యాంరావు, పంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామస్తులు కోరారు.

క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు


షార్ట్‌పుట్ విభాగంలో ఆడుతున్న యువకులు


పామెనలో కబడ్డీ ఆడుతున్న యువత

చేవెళ్ల: సీఎం కప్ క్రీడాపోటీలు రెండవ రోజు కొనసాగుతున్నాయని ఎంపీడీఓ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పామెన క్రీడా ప్రాంగణంలో పలు పోటీలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మండలస్థాయిలో గెలుపొందిన వారికి జిల్లాస్థాయిలో, తర్వాత రాష్ట్ర స్థాయిలో పోటీలు ఉంటాయని వివరించారు. మూడు రోజుల పాటు మండలస్థాయిలో జరిగే ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలను ఎంపిక చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని చెప్పారు. వాలీబాల్ పోటీల్లో దామరగిద్ద జట్టు విజేతగా నిల్వగా, ఆలూరు జట్టు రన్నరప్‌గా నిలిచిందని చెప్పారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విజేతల జాబితాను ఉన్నతాధికారులకు అందిస్తున్నట్లు చెప్పారు. వారి ఆదేశాల ప్రకారం గెలుపొందిన వారికి జిల్లాస్థాయి పోటీలకు సమాచారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ విఠలేశ్వర్‌జీ, పామెన సర్పంచ్ మల్లారెడ్డి, పీఈటీలు కె. శ్రీనివాస్‌రావు, అఫ్రోజ్, సంజీవ్, పంచాయతీ కార్యదర్శులు సీఆర్పీలు, సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.